A.G & S.G Siddhartha Degree College of Arts & Science, Vuyyuru

**NAME OF THE EVENT: WORKSHOPS**

Date: 25-9-2019

- **Technical session I:**

  Resource person –**Dr.V.Tulasidas** , Associate Professor Head Department of Human Resource Management,Acharyanagarjuna University, Guntur

- **Topic covered-** Brief report of the topic covered

Under the auspices of the history department, the students were made aware of policy and other issues by developing their eloquence and understanding the subject matter without memorizing it.






## పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**ఉయ్యూరు, న్యూస్‌టుడే:** యువత సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.తులసీదాస్ అన్నారు. బుధవారం స్థానిక ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో విద్యార్థులకు 'వ్యక్తిత్వ వికాసం.. జీవన నైపుణ్యాలు' అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామీణ యువతలో నైపుణ్యాలు మరింత పెరగాలన్నారు. సమస్యలను సమర్థంగా పరిష్కరించుకునే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలలి తప్ప.. ఆత్మహత్యలకు పాల్పడితే సాధించేది ఏమీ ఉండదని అన్నారు. సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.బాలకృష్ణ అధ్యక్షత వహించారు. చరిత్ర శాఖాధిపతి డాక్టర్ డి.రాజ్యలక్ష్మి పర్యవేక్షించారు. ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో బీఏ విద్యార్థులు.. తోటి విద్యార్థిని ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉంటే తమవంతు రూ.3 వేలు సేకరించి ఆమెకు అందజేశారు.

## విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేత

**ఉయ్యూరు, సెప్టెంబరు 25 :** తోటి విద్యార్థినికి అవసరమైన ఆర్థిక సాయం అందజేయడం ద్వారా స్నేహభావాన్ని చాటుకున్నారు ఏజీఅండ్ఎస్ జీఎస్ కళశాల విద్యార్థులు, కళాశాలలో బీఎస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినికి ఫీజు నిమిత్తం తోటి విద్యార్థులు కలిసి సేకరించిన రూ. 3 వేలు కళాశాల ప్రిన్సిపాల్ డి.బాలకృష్ణ ద్వారా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులను అభినందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం సేవా గుణం అన్నారు.